క్లుప్తంగా

క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో రుద్ర హోమం



రుద్ర హోమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో మాసశివ రాత్రి సందర్భంగా బుధవారం రుద్ర హోమం నిర్వహించారు. ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో జరిగిన ఈ హోమంలో 49 మంది దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం శుద్ధి



గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేస్తున్న బీజేపీ నాయకులు

పాలకొల్లు సెంట్రల్: ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా బీజేపీ నాయకులు మహనీయుల విగ్రహాలను పాలతో శుద్ధి చేశారు. బుధవారం స్థానిక బ్రాడీపేట లక్ష్మీగణపతి ఆలయం వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసి పూలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రావూరి సుధ, జక్కంపూడి కుమార్, కొండ ప్రసాద్, కె. గుప్త, వేరుకొండ దుర్గాప్రసాద్, బైలా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

పోడూరు: పోడూరు శివారు నంబూరివారిగరువు, రావిపాడు గ్రామాల్లో ఖాళీగా ఉన్న 2 వలంటీర్‌పోస్టుల భర్తీ చేయడానకి బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ డి.సుహాసిని అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు.

స్కూల్ గేమ్స్ విద్యార్థుల ఎంపిక



మార్టేరులో కబడ్డీ పోటీల్లో తలపడుతున్న బాలికల జట్టు

పెనుమంట్ర: మార్టేరు ఎస్వీజీహెచ్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అండర్-14, అంగర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయిలో బుధవారం యోగ, ఖోఖో, కబడ్డీ, క్రీడాంశాలలో ఎంపికలు నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం సీహెచ్ చిన్న సూర్యనారాయణరెడ్డి, ఎంఈఓ ఉంగరాల నాగేశ్వరరావు సెలక్షన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, పీడీలు సుజాత, కెనడి, ఊహ, కృష్ణ శ్రీనివాసరెడ్డి, మండల కోఆర్డినేటర్ పీడీ కృష్ణారెడ్డి, పెచ్చెట్టి దుర్గారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాటల పోటీలు



రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పాలకొల్లు అర్బన్: రోటరీ యూత్ సర్వీస్ మంత్‌లో భాగంగా పూలపల్లి ఎలీమ్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు పాటలు పోటీలు నిర్వహించారు. 6,7 తరగతి విద్యార్థులకు జూనియర్స్ గానూ, 8,9,10 తరగతి విద్యార్థులకు సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు రోటరీక్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు తెలిపారు. పాటల పోటీలకు న్యాయ నిర్ణేతగా కేపీపీ శర్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రావాడ సతీష్, కోశాధికారి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, చందక రాము, రాపాక రత్నరాజు, కఠారి నాగేంద్ర, కానూరి ప్రభాకర రావు, పోతాబత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొట్టి గాయపరిచారని ఫిర్యాదు

భీమవరం అర్బన్: అన్యాయంగా కొట్టి గాయపరిచిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్తపూసల మర్రు గ్రామానికి చెందిన బస్వాని నాగ వెంకటేశ్వర్లు అదే గ్రామానికి చెందిన కొల్లు మురళీకృష్ణకు ఇంటి సరిహద్దు విషయంలో గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొల్లు మురళీకృష్ణ అన్యాయంగా తనను కొట్టి గాయపరిచాడని బస్వాని నాగ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు హెడ్ కానిస్టేబుల్ పి.మహేశ్వరరావు తెలిపారు.

వైఎస్సార్ పింఛన్ కానుక పేదలకు వరం

గుడాల శ్రీహరి గోపాలరావు



పాలకొల్లు అర్బన్: వద్లవానిపాలెంలో లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు



పోడూరు: వేడంగిలో పింఛన్లు అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాలకు ఆర్థికంగా చేయూతనందించే వైఎస్సార్ పింఛన్ కానుక వరమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. మండలంలోని వద్లవానిపాలెంలో బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుక పథకం కింద నూతనంగా మంజూరైన పింఛన్లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు, డ్రెయిన్‌లు, మంచినీరు తదితర సమస్యల పరిష్కారానికి గడప గడపకు రెండో విడత నిధులు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు గోపి వివరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఈ నెల 15వ తేదీ నుంచి 30 వరకూ ఇంటింట నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకి పూర్తిగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషబాబు, సర్పంచ్ పెన్మెత్స పద్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, ఉపసర్పంచ్ బోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు అల్లం బుజ్జి, తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు, కోలాటి నవీన్, కోళ్ల సింహాద్రి, కోళ్ల రామారావు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి గుడాల గోపి అన్నారు. వేడంగి, మట్టపర్రు గ్రామాల్లో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పింఛను సొమ్ము అందజేశారు. టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, వైఎస్సార్ సీపీ నేత గుణ్ణం నాగబాబు పాల్గొన్నారు. సభలో నియోజకవర్గ ఇన్‌చార్జి గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి, లంచగొండితనానికి తావులేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైస్‌ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, సర్పంచ్‌లు చెల్లబోయిన శారద, దొమ్మేటి శ్రీనివాస్, మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, ముచ్చర్ల శ్రీరామ్, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, పేద్ర భక్తాంజనేయులు, గ్రామకమిటీ అధ్యక్షులు పెందుర్తి చరణ్‌కుమార్, కొల్లాబత్తుల రవి పాల్గొన్నారు. అలాగే పండితవిల్లూరు, కవిటం గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ చేతులమీదుగా కొత్తగా పింఛన్లు మంజూరైనవారికి పింఛను సొమ్ము అందజేశారు. జగన్నాథపురం గ్రామంలో సర్పంచ్ గుడాల శిరీష చంటి, ఎంపీటీసీ దిద్దే అఖిల చేతుల మీదుగా పింఛను సొమ్ము అందజేశారు. కవిటం, పండితవిల్లూరు సర్పంచ్‌లు చుట్టుగుల్ల పూర్ణిమ, ఇళ్ల లక్ష్మీచంద్రిక, సొసైటీ చైర్మన్‌లు, కర్రి శ్రీనివాస రెడ్డి, గెద్దాడ ఏకలవ్య, ఎంపీటీసీ కుక్కల సూర్యనారాయణ, ఉపసర్పంచ్‌లు పోతంశెట్టి సూర్య నారాయణరెడ్డి, సదమళ్ల వెంకటేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల వెంకట సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో...

మొగల్తూరు: మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి నూతనంగా మంజూరైన పింఛన్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ నెల 1న అందించిన 10,355 పింఛన్లు కాకుండా నూతనంగా మంజూరైన 513 పింఛన్‌లను ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, పార్టీ గ్రామ అధ్యక్షులు, తదితరులు అందించారు. ముత్యాలపల్లిలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పార్టీలు, మతాలు, కులాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లు అందించే ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

ఆచంటలో

పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆచంట పంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన 120 పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్ కుమార్, వేమన అప్పారావు, నిమ్మన సత్యనారయణ, ఆరుపల్లి శ్రీను, అడ్డాల సూర్యప్రసాద్, కార్యదర్శి నాగబాబులు పాల్గొన్నారు. పెనుమంచిలిలో సర్పంచ్ గణేషుల శేషవేణి, ఆచంట వేమవరంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటిల ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు.

పెనుగొండ మండలంలో

పార్టీలకతీతంగా టీడీపీ కార్యకర్తలకు పింఛన్లు అందించడం జరిగిందని దేవ ఉప సర్పంచ్ సాకా సుబ్రహ్మణ్యం అన్నారు. దేవలో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు గొడవర్తి సత్యనారాయణ, దొమ్మేటి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. కొఠాలపర్రులో వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను ఆధ్వర్యంలోనూ, తామరాడలో సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టరు కుసుమే రాంబాబులు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: మండలంలో కొత్తగా 556 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. దీంతో గ్రామగ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర పింఛన్లు సెప్టెంబరు నెలలో రెండు విడతలుగా పెద్ద ఎత్తున మంజూరయ్యాయి. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కొత్త పింఛన్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు.

ఓడూరులో..

పెనుమంట్ర: ప్రభుత్వం అర్హులైన వారికి వెంటనే పింఛన్ అందజేస్తున్నట్లు ఓడూరు సర్పంచ్ బుర్రా రవికుమార్ అన్నారు. బుధవారం కొత్తగా మంజూరైన పింఛన్‌లను బుధవారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో 16 మందికి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో పింఛన్‌లు అందజేశామని వివరించారు. కార్యక్రమంలో సెక్రటరీ సత్యనారాయణ, కన్వీనర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదవర్గాల ఆశాజ్యోతి సీఎం జగన్

పెనుగొండ: పేదవర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ కొనియాడారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో కొడమంచిలి పంచాయతీలో మంజూరైన 30 కొత్త పింఛన్‌లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు యల్లమెల్లి బేబీ రాజేష్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండేటి రమేష్, పార్టీ నాయకులు బొరుసు రాంబాబు, గున్నాబత్తుల వెంకటాచారిలు పాల్గొన్నారు.



మొగల్తూరు: ముత్యాలపల్లిలో పింఛన్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాపూజీ



పెనుగొండ: కొడమంచిలిలో పింఛన్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సీతారామ్



నరసాపురం రూరల్: రాజుల్లంక గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం



పెనుమంట్ర: ఓడూరులో కొత్తగామంజూరైన పింఛన్‌లు అందజేస్తున్న సర్పంచ్ రవికుమార్

గణపతి ఉత్సవాలకు శ్రీకారం



గణపతి ఉత్సవాలకు రాట పాతుతున్న నిర్వాహకులు

పాలకొల్లు సెంట్రల్: విఘ్నాలను తొలగించే అధినాయకుడు, భక్తుల నుంచి మొట్టమొదటి పూజలందుకునే గణనాయకుడు మహాగణపతి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహణ కోసం నిర్వాహకులు బుధవారం రాట ముహూర్తాలు చేశారు. సోమవారం నుండి వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. చాలా మంది గణపతి ఉత్సవ నిర్వాహకుల్లో వినాయకచవితి 18 సోమవారం చేయాలా? 19 మంగళవారం చేయాలా? అనే సందిగ్ధంలో ఉన్నారు. ఆయా మండపాల పురోహితులు నిర్వహించే ముహూర్తాలకు విగ్రహాలను ప్రతిష్ట చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెపుతున్నారు. పట్టణంలోని అచ్చుగట్లపాలెం బొర్రావారి తోటలో నిర్వాహకులు రాట ముహూర్తం సందర్భంగా రాటను పాతారు. ఈ కార్యక్రమంలో కుంపట్ల రాజా, రావూరి చాచా, కర్రె రవి, మండెల రాధ, రేలంగి తాతాలు, మండెల సుబ్బారావు, గణేసుల రవి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



నవుడూరుగరువులో ఏర్పాటు చేసిన పొలం బడి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ రహీమ్

మొగల్తూరు: సార్వా సాగులో ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ కోరారు. బుదవారం శేరేపాలెం పంచాయతీ నవుడూరుగరువులో ఏర్పాటు చేసిన పొలం బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయా శాఖ అధికారుల సలహాలు తీసుకుని ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. సాగు చేసిన ప్రతీ రైతు ఈ క్రాప్‌లో నమోదు చేయించుకుంటే ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలు, పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలలో తమ సిబ్బంది సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆర్‌బీకేలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లంకలకోడేరు జెడ్పీ స్కూల్ సందర్శన



లంకలకోడేరు జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

పాలకొల్లు అర్బన్: జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు నూరుశాతం మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రజా పంపిణీ నిర్వహణ నోడల్ అధికారి డా. ఉపేంద్ర సింగ్ కోరారు. లంకలకోడేరు జెడ్పీ ఉన్నత పాఠశాలను బృందం బుధవారం సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో బియ్యం, గుడ్లు, చిక్కీలు, రాగి పిండి, బెల్లం పొడి నిల్వలు పరిశీలించారు. అలాగే వాటి నాణ్యతను కూడా పరీక్షించారు. మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించారు. వంటల తయారు చేస్తున్న విధానం పరిశీలించి ఏజన్సీ నిర్వాహకులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్లను సబ్సిడీ ధరలకు అందించాలని ఏజెన్సీ నిర్వాహకులు కేంద్ర బృందం సభ్యులకు తెలియజేశారు. 95 శాతం విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేయడం పట్ల బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన, పాఠశాల పారిశుధ్య జిల్లా సమన్వయకర్తలు కె కృష్ణారావు, జి చిన్నయ్య, ఎంఈవో గుమ్మళ్ల వీరాస్వామి, హెచ్ఎం జీబీజే ప్రసాదరావు, సహోపాధ్యాయులు జనార్థనరావు, టి సుధీర్, పీఈటీలు కె.ప్రకాశరావు, కేవీఆర్ సురేష్, సీఆర్‌పీ బి.రామ్మకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష



పెనుమంట్ర ఎంపీడీవో కార్యాలయంలో వీసీలో పాల్గొన్న ఎంపీడీవో, వైద్యసిబ్బంది

పెనుమంట్ర: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ నెల 30 నుంచి అక్టోబరు 18 వరకు గ్రామాల్లో జరుగుతుందని పెనుమంట్ర ఎంపీడీఓ వి.పూర్ణబాబ్జి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేసారు. ఈనెల 30న నెగ్గిపూడి, అక్టోబరు 3న ఆలమూరు, 4న నత్తారామేశ్వరం, 5న మార్టేరు-2లో, 6న పెనుమంట్ర-2లో, 7న జుత్తిగ, 9న నెలమూరు. 10న ఓడూరు, 11న మల్లిపూడి, 12న వెలగలవారిపాలెం, 13న సోమరాజు ఇల్లిందలపర్రు, 16న సత్యవరం, 18న వెలగలేరు. గ్రామాల్లో జరుగుతుందని తెలిపారు. వీటిలో పెనుమంట్ర సీహెచ్‌సీ పరిధిలో టీం వన్‌లో వై అనూష, టీం-2లో కె లావణ్య, ఆలమూరు సీహెచ్‌సీ పరిధిలో టీంవన్‌లో డాక్టర్ వి అనిల్‌కుమార్, టీం-2లో కె ప్రదీప్‌కుమార్, మార్టేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో టీం వన్‌లో కె కార్తీక్, టీం-2లో డాక్టర్ ఎస్‌కే ఛావిర్‌లు అందుబాటులో ఉంటారని చెప్పారు.

నవరత్నాలతో ప్రజల ఇళ్లల్లో కాంతులు



దొడ్డిపట్లలో మాజీ వైస్ ఎంపీపీ అడ్డాల వెంకటరెడ్డినాయుడికి బ్రోచర్ అందిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు

యలమంచిలి: మండలంలోని దొడ్డిపట్ల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం పండుగ వాతావరణంలో జరిగింది. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఏ ఇంటికి వెళ్లినా నవరత్నాల్లో కనీసం రెండు మూడు పథకాలు మాకు లభించాయని ప్రజలు ఆనందంతో చెప్పారు. ప్రతి నెలా మొదటి రోజు తెల్లవారుజామునే వలంటీర్స్ వచ్చి పింఛన్ డబ్బులు ఇవ్వడంపై పింఛన్ లబ్ధిదారులంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ సాధారణంగా అధికారంలో ఉన్న నాయకులు గ్రామాలలో పర్యటిస్తే నిలదీతలు, నిరసనలు ఉంటాయన్నారు. కానీ జగనన్న పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా వలంటీర్స్ ద్వారా అన్ని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేయడంతో ప్రజలంతా హాయిగా ఉన్నారని చెప్పారు. నవరత్నాల పథకం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడమే కాకుండా గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న జగనన్నకు ప్రజల అండదండలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓదూరి శ్రీనివాసరావు, సర్పంచ్ చెల్లుబోయిన ప్రమీల కుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు ముచ్చర్ల శ్రీరామ్, బోనం బులివెంకన్న, ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు, కానూరి కృష్ణారావు, శిరగం శ్రీనివాస్, కోళ్ల వెంకటేశ్వరరావు, పితాని బాలాజీ, చేగొండి కుమారస్వామి, చేగొండి దత్తు తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలకొల్లు మండలంలో పింఛన్ల పంపిణీ

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు దగ్గులూరులోనూ, 10 గంటలకు లంకలకోడేరు, 10.30 గంటలకు భగ్గేశ్వరం గ్రామంలోనూ, 11.00 గంటలకు చింతపర్రులోనూ, 11.30 గంటలకు బ్రాడీపేట 1వ సచివాలయంలో 1, 2, 3వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్లు అందజేస్తారన్నారు. అలాగే 12 గంటలకు 9వ సచివాలయంలో 20, 21 వార్డులకు చెందిన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు దొడ్డిపట్లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్ర, జిల్లా, మండల, వార్డు నాయకులు పాల్గొనాలని వారు కోరారు.

రోగికి ఆర్థిక సాయం అందజేత

మొగల్తూరు: మండలంలోని కేపీ పాలెం నార్త్ గ్రామానికి చెందిన బిరజా రమేష్ కుమార్తె మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. దీంతో బాధిత కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం అందించేందుకు గ్రామంలోని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ముందుకు వచ్చి రూ.10వేలు విరాళాలు సేకరించారు. బుధవారం ప్రిన్సిపాల్ జీవి నర్సింహమూర్తి, అధ్యాపకులు బాధిత కుటుంబానికి ఆ సొమ్మును అందించారు.

చంద్రబాబు అరెస్ట్ విషయంలో టీడీపీ దుష్ప్రచారం



ఆచంటలో విలేకర్లతో మాట్లాడుతున్న వైసీపీ ఉపాధ్యక్షుడు కిషోర్

పెనుగొండ: స్కిల్ స్కామ్‌లో రిమాండ్‌కు వెళ్లిన చంద్రబాబును కాపాడుకోవడానికి టీడీపీ శ్రేణులు దుష్ప్రచారం చేస్తూ విధ్వంసకర పరిస్థితులు సృష్టిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వైట్ల కిషోర్ కుమార్ విమర్శించారు. బుధవారం ఆచంటలో విలేకరులతో మాట్లాడుతూ ఎంతటివారైనా చట్టం ముందు సమానమేనని, శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఉల్లం రామానుజం, తప్పెట్ల వెంకట్రావు, మనవర్తి విజయ్‌కుమార్, దేవిరెడ్డి రాంబాబు, వస్కా ఉమేష్, మనవర్థి శుభకరరావు, నెక్కంటి రామలింగేశ్వరరావు, గుత్తుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోగి వైద్యానికి వసుధ ఆర్థిక సహాయం

పాలకొల్లు అర్బన్: మొగల్తూరు మండలం కేపీ పాలెం గ్రామానికి చెందిన బి.రమేష్ దంపతుల కుమార్తె సంకీర్తన బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుంది. రమేష్ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సహాయాన్ని బుధవారం సంకీర్తన తండ్రి రమేష్‌కు ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు చేతుల మీదుగా అందజేశారు. వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.